REGD. NO. A. 40 విడి ప్రతి 0-3-0 శుక్రవారం 15-1-60

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామా నాయుడు

సంపుటి 32 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 3



విరమిస్తున్న కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి

## ఇందిరమ్మకు వీడ్కోలు–

## సంజీవరెడ్డిగారికి స్వాగతం! ★

శ్రీమతి ఇందిరాగాంధి పన్నెండుమాసాల అధ్యక్షత తర్వాత వీడ్కోలు పుచ్చుకున్నది. శ్రీ నీలం సంజీవరెడ్డిగారు బెంగుళూరు కాంగ్రెస్ అధ్యక్షులైనారు.

విరమిస్తున్న శ్రీమతి ఇందిరమ్మగారికి వీడ్కోలిస్తూ, క్రొత్త అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిగారికి స్వాగతం పలుకుతున్నాము.

◆◆ ◆◆ ◆◆

శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెస్ అధ్యక్షత యిటీవలి కాంగ్రెస్ చరిత్రలో పుజ్వలమైనది.

# శ్రీ సంజీవరెడ్డిగారి ముందున్న సమస్యలు



బెంగుళూరు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి

సోషలిస్టు తరహా సమాజ స్థాపనాశయాన్ని చేపట్టిన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబరు రైతే, ఆ ఆశయానికి సంబంధించి విప్లవ నినాదాన్నిచ్చి దేశాన్ని ఆలోచనలో, అలజడిలో ముంచింది శ్రీమతి ఇందిరాగాంధీగారి అధ్యక్షత. ఆశయపరంగా ప్రజాస్వామ్య సామ్యవాద వర్గాలకు కాంగ్రెస్ నెలవు అనే ఖ్యాతి ప్రాముఖ్యం గాఢంగా కలిగింది నాగపూరు కాంగ్రెస్ తర్వాతనే. రాజకీయంగా నిర్దుష్టమైన పార్టీ ఏర్పాటుకే అవకాశం కల్పించింది ఇందిరమ్మగారి కాంగ్రెసే. కాంగ్రెస్‌లో వుండే మితవాద వర్గాలను బయటకుపొమ్మని హెచ్చరించింది, ప్రజాస్వామ్య అతివాదవర్గాలను కాంగ్రెస్‌లోనికి రమ్మని ఆహ్వానించింది ఇందిరమ్మ కాంగ్రెసే. ఇటు ఎరువుతెచ్చుకున్న సామ్యవాద ఆశయం గిట్టక ఎంతమంది కాంగ్రెస్‌నుండి బయటకుపోయారో; కాంగ్రెస్ క్రొత్త ఆశయం మీద మోజుతో అంతమంది బయటనుండి వచ్చిచేరారు! అంటే బయటకు పోవలసినవారు ఎంత ఎక్కువగా వున్నారో, బయటనుండివచ్చి చేరవలసినవారు అంత అధికంగానే వున్నారన్నమాట! దీనినే మరోవిధంగా చెప్పాలంటే– కాంగ్రెస్ సోషలిస్టు ఆశయాన్ని చెప్పినంతగా చేయదనే నమ్మకంతో ఎంతమంది కాంగ్రెస్‌వాదులు పదవులు వీడకుండా వున్నారో; ఆ విశ్వాసంతోనే ప్రజాస్వామ్య అతివాద పక్షాలవారుగూడా చేరుటకు ముందుకు రావడంలేదు. అయితే యిటు పోవడాలు, అటు చేరడాలు కొద్దిగానైనా జరుగుతూనే వున్నవి. ఈ పార్టీల పునర్నిర్మాణం నిర్దుష్టంగా ఎప్పుడు పూర్తి అవుతుందో, కాంగ్రెస్ భావివైఖరిని బట్టిగాని చెప్పలేము. మొత్తానికి ఇందిరమ్మ కాంగ్రెస్ దేశానికి మరో పార్టీనిచ్చింది. నాగపూరు శంఖారావమే, ఆలస్యం కావలసిన స్వతంత్రపార్టీ నిర్మాణాన్ని త్వరితపరిచింది.

◆◆ ◆◆ ◆◆

శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెస్ అధ్యక్షురాలుగా అంత స్వల్పవ్యవధిలో ఏ కాంగ్రెస్ అధ్యక్షుడు పరిష్కరించ సాహసించని ముఖ్యసమస్యలను కట్టుదిట్టంతో సాధించి, తన వ్యక్తిత్వాన్ని చాటుకున్నది. ఇందిరమ్మ కాంగ్రెస్ అధ్యక్షురాలు కాకుంటే కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం పోయేదికాదు; బొంబాయిని భాషాప్రయుక్తంగా విభజించాలనే నిర్ణయం జరిగేదికాదు; టిబెట్ విషయంలో చైనాకు వ్యతిరేకంగా నెహ్రూవిధానం అంత కటువుగా వుండేదికాదు. ఈ విధంగా ఇందిరాగాంధిగారి కాలంలో ముఖ్యమైన రాజకీయ నిర్ణయాలు జరిగినవి; కాంగ్రెస్‌లో క్రొత్త చైతన్యం తొణికిసలాడింది; పదవి పోయినంతటి [illegible] పోయిన ప్రతిష్ఠను చేకూర్చుకున్నది. ప్రతివిషయంలో స్పష్టమైన, [illegible] వైఖరి నవలంబించి, వున్నది కొద్దికాలమైనా, [illegible] అనిపించుకున్నారు ఆమె. కాంగ్రెస్ అధ్యక్షురాలైనప్పుడు ఆమె శక్తిసామర్థ్యాలమీద, [illegible] విషయాల్లో సందేహాలుండినవి. కాని ఆమె కార్యసాధకురాలుగా, ముందుచూపుగల అధ్యక్షులు [illegible] తీసిపోని వ్యక్తిగా రుజువుచేసుకొని, [illegible] గౌరవాభిమానాలను పొంది విరమిస్తున్నది. [illegible]

—[illegible] 4-వ పేజీలో




# 1960 లో మనసంగతి ఎట్లావుంటుంది?

**1960**లో మనసంగతి ఎట్లావుంటుంది?

1970 వరకు యుద్ధ భయం లేదని మన ప్రధాని అభయమిస్తున్నాడు. అందువల్ల కనీసం 1960లో యుద్ధాన్ని గూర్చి ఆలోచన మనక్కరలేదు. కాని ఇటలీ జ్యోతిష్కుడొక్కడు (ఈయన సుప్రసిద్ధుడట—క్రుశ్చేవ్—ఐక్ సమావేశాన్ని ముందే లోకానికి చెప్పినట) ప్రాకృతిక దుస్సంఘటన లనేకం 1960లో రాగలవని అంటున్నాడు. అనగా తుఫానులు, వరదలు, భూకంపాలు ఇత్యాది విపరీతాలంటవి. అన్నానికి మనం అవస్థపడే మనకు పంటలకు నష్టంవచ్చే పని జరిగితే మన సంకటానికి మేర వుండదు. అందువల్ల మన భవిష్యత్ ఆహార సప్లయి అంచనాలలో దీనిని గమనించడం మంచిది.

◆ ◆ ◆

మొన్న కింకోక శుభవార్త! తనతో మొన్న ట్లకు సమ్మతించిన అగ్రరాజ్యముఖ్యులు సేనలను తగ్గించడానికి తటపటాయిస్తే, తన దేశంలోని మామూలు మిలిటరీ శక్తిని తొలగించి దాని స్థానే రాకెట్ శక్తిమీద ఆధారపడి తన బలాన్ని, రక్షణశక్తిని పునర్నిర్మించడం సంభవమని క్రుశ్చేవ్ లోకాన్ని హెచ్చరించినాడు.

ఇంకొక నూత్నసంవత్సరపు కానుక క్రుశ్చేవ్ లోకానికి అందజేసినాడు. "కమ్యూనిస్టేతర రాజ్యాల ప్రభువర్గాలకు, ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమేమనగా ఆఖరుకు కమ్యూనిజమే జయిస్తుందోహో! కండ్లుతెరుచుకుని చూడండి" అని రష్యా నియంత సర్వరాజ్య ప్రతినిధులకూ మాస్కోలో ప్రకటించినాడు.

పై రెండు ప్రకటనలు మనకోంట్లకు చాల ముఖ్యమైనవి. రష్యా పక్షానికీ, ఇతరుల పక్షానికీ సంధిజరిగిన తర్వాత, రష్యావలన ఎట్టి ప్రమాదమూ లేదని తెలిస్తే, అమెరికాబృందం మీద ఆధారపడిన వారికి గింజరాలదు. నాటో నీళ్లకలిసిపోతుంది. వెనకబడిన దేశాల అభివృద్ధికి అర్జన్సీ (అత్యవసరం) వుండదు. ఆఫ్రికా ఉద్ధరణ అడుగున బడగలదు.

మనకిటు చైనా, అటు రష్యా కొంత సాయం ఎప్పటికప్పుడు చేస్తూవుంటేనేగాని మనప్రగతినిగూర్చి లోకం పట్టించుకోదు.

◆ ◆ ◆

చైనా మనకు 1960 లో ఇతోధికంగా సాయపడగలదు! మనం ఎంత మొత్తుకున్నా, చైనా ప్రభువర్గీయులు తమపాటే పాడుతున్నారు. మనకొండలలో దొరకబడి ఒక్కడుగు అవలకు కదలకుండా పంప్రదింపులకు సిద్ధమే నంటున్నారు.

దేశాన్ని తన సాయకత్వాన పునః కట్టిగా ఏకం చేయుటానికి నెహ్రూగారు ఈ మహాదవకాశాన్నిచ్చిన మావో ప్రభృతులకు మనం కృతజ్ఞులం.

◆ ◆ ◆

అమెరికన్లు మనకు తమ అదనపు ఆహారపు సప్లయిలను అందజేయడానికి ఇష్టపడుతున్నారు. 1960 లో ఇది ఆరంభమవుతుంది. మన జనాభా యింతలో తగ్గదు, కాగా హెచ్చగలదు గనక నాలుగు కాలాలపాటు ఈసాయం మనకు కావలసియుంటుంది. దీనికై ప్రయత్నం జరగవలెను.

ఇంతేగాక రాగుల పంటను మనం విశేషంగా అభివృద్ధి చేయదగునని విజ్ఞాని హార్లేకా చేసిన సూచన అమలు జరిగితే చాల లాభం టుంది. మన రాగిమాల్ట్ ఓవల్టినువంటి కదా స్థానికి సరిపోతుందని అనుభవంవలన తెలిసింది. దక్షిణాదిన గోధుమకంటె రాగి ఎక్కువ పండించే అవకాశంగలదు. మనం బియ్యంతో పాటు కొంతరాగిని ఉపయోగించుకుంటే మన తిండికి కొంచెం పుష్టికలుగుతుంది.

◆ ◆ ◆

చైనాతో సరిహద్దున మనం బాధపడుతుంటే, కంబోడియావారు థాయిలాండ్ తో బాధపడుతున్నారట. సరిహద్దు తగాదాలు

—తరువాయి 7 వ పేజీలో

## కేరళ కమ్యూనిస్టుల అవినీతి

కేరళరాష్ట్రంలో కొట్టాయంజిల్లా ఎట్టుమనూరులో విత్తనాలు పండించే క్షేత్రంకోసం 100 ఎకరాల భూమిని ఒకలక్ష రూపాయలుపెట్టి కొన్నది నంబూద్రిపాద్ ప్రభుత్వం. ఇది కొండప్రాంతమనీ సాగుకు అనువైనదికాదని జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసరుసలహా యిచ్చినప్పటికీ, దానిని కొన్నారు. కాని యీనాటివరకు ఆ భూమిలో విత్తనాల క్షేత్రం ప్రారంభించబడలేదు.

ఇటీవల అవినీతి నిర్మూలనాధికారి జేసిన పరిశీలనలో, యీ క్షేత్రం నిరుపయోగం రుజువైందనీ, స్థానిక కమ్యూనిస్టులకు లాభం చేకూర్చడానికి దీనిని కొన్నారని తేలింది.

కాంగ్రెసు ప్రభుత్వ దుబారాను ఆడేపనిగా దుయ్యబట్టే మన కామ్రేడ్లు తమప్రభుత్వ అవినీతికి ఏమి సమాధానం జెప్తారో?

## కేరళ ఎన్నికలపై శ్రీ గోపాలరెడ్డి

కేరళ ఎన్నికల ప్రచారానికి పోయిన కేంద్రమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిలా అన్నారు—

"కేరళ ఎన్నికల ఫలితంకొరకు ప్రపంచం ఎదురుచూస్తున్నది. నవంబరులో నేను ఇండోనేషియాలో వుండగా డాక్టర్ సుకర్నో యీ ఎన్నికల ఫలితం ఎట్లా వుండబోతుందని అడిగారు. సింగపూరు, మలయా, ఇండోనేషియా మంత్రులు గూడా యీ విషయాన్ని ఆసక్తితో ప్రశ్నించారు. ఆ దేశాలలోని పత్రికలు ప్రకటించే విషయాలలో ఒకటి చైనా, రెండవది కేరళ.

"కేరళ పర్యటనలో నాకు, కమ్యూనిస్టులు పరాజయం పొందిన 1955 ఆంధ్ర ఎన్నికల దృశ్యాలు కనుపించినవి. కేరళ ఎన్నికలలో కాంగ్రెస్—ప్ర. సో. పార్టీ—లీగ్ ఐక్యసంఘటనకు మంచి మెజారిటీ రాగలదు."

—

# కసుమూరు కాలువ స్కీము-పారుదల వివరాలు

* * * శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి * * *

నెల్లూరు జిల్లాలోని కసుమూరు కాలువ చరిత్ర ఆ ప్రాంతప్రజలందరికి విదితమే. ఈ స్కీము ఎప్పుడో మంజూరై పూర్తయిపోయి ఫలితము యిప్పటికే అనుభవానికి వచ్చియుండవలసినది. కాని ఆ ప్రాంతప్రజలు దురదృష్టవశాత్తు ఆ ఫలితములను నోచుకోవలేదు. అప్పటి రైతులు పట్టుదలవల్లనైతేనేమి, ప్రజలప్రతినిధుల నిర్విరామకృషివల్ల అయితేనేమి ప్రస్తుతము కేంద్రప్రభుత్వ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి సహాయమువలన నయితేనేమి, ఆంధ్రప్రదేశ ప్రభుత్వము ఈ స్కీమును మంజూరుచేసినారని తెలుపుటకు సంతోషించుచున్నాము. ఈ స్కీము నా జీవితాశయములలో ముఖ్యమైనది. యెట్టకేలకు ఇది సిద్ధించినందుకు ఆంధ్రప్రదేశ ప్రభుత్వానికి ముఖ్యముగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి నా ధన్యవాదాలర్పించుచున్నాను.

ఈ కసుమూరు కాల్వ వివరాలు తెలిసికొనే ముందు దీనికి ముఖ్య ఆధారమైన మన పెన్నానది సంగతి ఆలోచించాలి. మన పెన్నానది ఆంధ్రప్రదేశ్ లోని ముఖ్యనదులలో గోదావరి, కృష్ణ నదుల తర్వాత ప్రధానమైంది. మనకు జూలై, ఆగస్టు నెలలలో వచ్చే ప్రథమ వర్షఋతువువల్ల అక్టోబరు, నవంబరు నెలలలో వచ్చే రెండవ వర్షఋతువువల్ల మన వ్యవసాయ తరుణములో కావలసినంత నీరు మన పెన్నానదిలో ప్రవహించుచున్నది. గతకాలములో మనజిల్లాలో ఈ నదికి రెండు ఆనకట్టలు కట్టబడినవి. మొదటిది సంగం వద్ద, రెండవది నెల్లూరువద్ద. ఈ ఆనకట్టలవల్ల రెండులక్షల యకరముల వరకు సాగుబడి అగుచున్నవి. నెల్లూరు ఆనకట్టమీద ప్రవహించే వరదల అంచనాలు చూస్తే గత ముప్పయి సంవత్సరాల

—తరువాయి 6-వ పేజీలో

ముసుగులో సొగసు తెలుపగలవి



★
ప్యారిస్ బ్యూటీ
నైలాన్
* * *
వెంబర్గ్ సిల్కు
నైలాన్
* * *
కోపర్ హేగన్ కలర్
నైలాన్
★

రాయవరపు
శంకరయ్య & సన్సు
CLOTH MERCHANTS
TELEPHONE : 138.
ట్రంకురోడ్డు—నెల్లూరు

ఆదివారం అంగడి వున్నదండి.

## [illegible] పద్యాలు

### సంజీవయ్య

కొట్టిరిగి కేతిలోఇడె
పుట్టిన వచ్చిన జలమౌ పూజాఫలమో
కట్టిరి పట్టము, మాట్లో
కొట్టేకాన్ ముఖ్యమంత్రికొల్వ అన్నప్పటన్.

ఆరితేరినారు ఆంధ్రసాహిత్యంలో,
చెప్పదగినవక్త, గొప్ప వ్రాయుట
వుండదగినవ్యక్తి వుత్తోదుగాదయ్యా
సత్తగల్లయని సంజీవయ్య.

### ఏ. సి. రెడ్డి

నిత్యతుంది ఏ. సి. నెల్లూరుభూస్వామ
మంత్రిగారు ఆంధ్రమండలమునకె
యింతిమంచివారు యాత్రక్కలేదండి
ఆనమోళ్ళబిడ్డ అమితలుంకు.

ఏను ప్రశ్న వెపితి ఏదారిక్రిందటె
ఆనమయ్యమంత్రి యాతచేతను
మనము గీటుపెడితె, మాటంటే, తప్పదు
జరిగి తీరుతుంది తిరుగులేదు.

### రష్యారాకెట్టు

రష్యదేశమేదో రాకెట్టు సృష్టించి
పైకి వదిలిపెడితె వరిలోన్న
పాగదసాగివారు ప్రొద్దొస్తమానమ్ము
దాన్నిచూర్చి పిర్రింటు దండగండి.

రావణామకుండు, రామాయణమా జాల్య?
చంద్రమండలముపై చాలపొట్ల
వైకయాత్రచేసి జయధ్వజ మెగింది
యెత్తె ధ్వజము, రష్య యెక్కలేమి?

### రీటాడ్యాన్సు

ఆంధ్రులారా రీటా ఆడుదంచె వెల్లారు
తెలప్రజలు టౌనుహాలు బట్ట
వంగకుండుచాయ బంగారు రీటమ్మ
మాక్కరాని చేను మూగ్గబోతి.

### ధాన్యంధరలు

కష్టపుంటె రైతు పాపిష్టిసేత్రాలు
పోర్పలేవు, ధరలు వోవరంటయే
కంటిపాప రైతు గుల్లారిపొయ్యా
బక్కజిక్క ఎట్ల బ్రతుకుతారో.

కాఫీ తీసుకొనియు ఆఫీసుకెంచేస్త
పైక్కుద్రిప్పి కాజా పాన్లా పేడో
కళ్ళజాస్తు, రైతు కష్టాలనష్టాలు
నాకు బల్లదంటూవ్ న్యాయమేం?

కాడిగిత్తలెంత? కొన్నెంత? పాలెంత?
పైవనేదవెంత? పన్నులెంత?
శిలలెంత? మీరు లెక్కించి చెప్పండి.
రైతు ఖర్చులెంతో రాబడెంతో.

### రక్తదాత

ఉన్న నెత్తురంత పూర్తోళ్ళకిస్తావు,
వద్ది వెనకయుండదు దాచుకోవు,
యింత నవీనయుగము ఏంలేని లాభంల
వల్లుయిల్లుగుల్ల వడ్డీ రాదు.

---

## ఇదీ లోకవృత్తం

(3 వ పేజీకొరవ)

కేవలం 'యిజమ్'లను బట్టి వచ్చేటట్లులేదు. పరిహద్దున్నచోటల్లా ఎక్కడో ఒకప్పుడు ఒక తగాదా వచ్చేటట్లున్నది.

సాధారణంగా మంచి పొరుగు చూదుకుని యిండ్లు చూచుకుంటాము. కాని దేశాలకు మాత్రం పొరుగు అనేది లేకపోతేదా? పొరుగు

...అంటే విరుగు అనే భావన వుండవలసిందేనా?

ఇండోనేషియాలో వ్యాపారాలు, సాహారాలు (బర్మాలో మన నాటుకోట శెట్టియార్ల వలె) చేసి జంటిదాకా వలాయిస్తూ వుండిన పంతన్నులైన చైనావారిని 'పరదేశీయులు'గా ఇండోనేషియన్లు కరిగజేస్తే, వారిని 'అప్పదా మలుగా' పంతన్నుల విరోధులైన కమ్యూనిస్టుల ప్రభుత్వం వక్షల్లో చైనావారు పరిగిడేస్తున్నారు. దేశభక్తి శేక దేశాభిమానం పరిహద్దులు దాటిపోగలదు; 'యిజ'ముల హద్దులనుకూడా దాటిపోగలదు.

మన దక్షిణాది వ్యాపారులను బర్మావారు తరిమితే మనం లోలోపలికి వెళ్ళి పూరుకున్నాము. మన ప్రభుత్వం వారి కత్తు మనలంటిస్తే 'ఇది వుత్త బూర్జువాప్రభుత్వం' అని వామపక్షీయు లంటారేమోనని మనం భయపడ్డాము. లంకలో (సింహళంలో) మన పరిస్థితి అట్లేవున్నది.

కాని చైనా 'బూర్జువా' కాదుగనక, బూర్జువాప్రవృత్తిని ప్రదర్శిస్తే బాధలేదేమో! ఈ లోకం అతి విచిత్రమైనది.

---

## వార్తలు—వ్యాఖ్యలు

(2వ పేజీ కొరవ)

సంబంధించి ఉభయ దేశాలమధ్య అయిదు తగాదాలున్నవి. వీటిలో నాలుగు పంజాబ్ ప్రాంతంలో రాడ్క్లిఫ్ అవార్డు అన్వయమునకు సంబంధించినవి. ఆయిదవ తగాదా—పశ్చిమ పాకిస్తానులో సింధుప్రాంతం,బొంబై రాష్ట్రంలోని మధ్యకచ్ రాణాలోని రాన్ కెట్ అనే 250 ఎకరాల కమతముల రీడుకు సంబంధించినది. పంజాబ్‌లోని తగాదాలు—ఫిరోజ్‌పూరు జిల్లాలోని సట్లెజ్ నదిమీదగలదు లేమంటి, హుస్సేనివాలా హెడ్ వర్క్సు; పశ్చిమ పాకిస్తానులో లాహోర్ జిల్లా సరిహద్దువగల అమృతసర్ జిల్లాలోని దాగ్‌లక్షేక, పాక్జామార్జా గ్రామాల సరిహద్దులకు సంబంధించినవి. ఈ సరిహద్దు తగాదాల విషయం, 1958 లో భారత ప్రధాని శ్రీ నెహ్రూ, ఆనాటి పాకిస్థాన్ ప్రధాని శ్రీ ఫిరోజ్ ఖాన్ నూన్ల మధ్య సమాలోచనలు జరిగినవి గాని, సమాధానం కుదరలేదు. తర్వాత 1959లో మన కామర్స్ వెల్త్ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్ యీసమస్యపై సమాలోచనలకు కరాచీ వెళ్లాడు గాని వారికృషి ఫలించలేదు. మరలా యిప్పుడు యిండియా పాకిస్తాన్ ప్రభుత్వాల ప్రతినిధివర్గాలు, పశ్చిమ సరిహద్దు గురించి గత పదిరోజులుగా కరాచీలోను, ఢిల్లీలోను సమాలోచనలు జరిపి ఒక అంగీకారానికి వచ్చారు. మన ప్రతినిధివర్గానికి కేంద్రమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్, పాక్ ప్రతినిధివర్గానికి శ్రీ కె. యం. షేక్ అధ్యక్షత్వం వహించారు. గత అక్టోబరులో తూర్పు పాకిస్తాన్ సరిహద్దుల తగాదాను వీరు సుహృద్భావంగా పరిష్కరించగలిగారు. నాటి మిత్రభావమే, పశ్చిమసరిహద్దు తగాదా సమాలోచనలలోకూడ వెలకొన్నది. పాలం విమానాశ్రయంలో, ప్రెసిడెంటు అయూబ్ ఖాన్—ప్రధాని శ్రీ నెహ్రూ సమావేశం తర్వాత ఉభయదేశాలమధ్య ఏర్పడ్డ సుహృద్భావం, సరిహద్దు తగాదాల పరిష్కారానికి తోడ్పడుతున్నది. కచ్ రాణాలోని రాన్ కెట్ అనే అంశంమీద తప్ప, మిగతా నాల్గు అంశాల విషయంలో యిచ్చిపుచ్చుకోవడం ద్వారా ఉభయ దేశాలమధ్య ఒడంబడిక కుదిరింది. ఇట్లే కాశ్మీరు సమస్యనుకూడ పరిష్కరించుకోగలిగితే, ఇండియా పాకిస్తానుల ప్రజలందరూ ఎంతో హర్షిస్తారు. అందుకు ఉభయదేశాలు ప్రయత్నించడం అవసరం.

---

## పంచాంగం

### గృహారంభప్రవేశ ముహూర్తములు

10—2—1960, 17—2—1960 తేదీలు విశిష్ట ముహూర్తములు.

#### జనవరి తిథులు

| | | | | |
|---|---|---|---|---|
| 16 శని | విదియ | ఉ. | 7—2 గం. ని. |
| 17 ఆది | తదియ | ఉ. | 7—46 గం. ని. |
| 18 సోమ | చవితి | ఉ. | 8—2 గం. ని. |
| 19 మంగళ | పంచమి | ఉ. | 7—49 గం. ని. |
| 20 బుధ | షష్ఠి | ఉ. | 7—4 గం. ని. |
| 21 గురు | అష్టమి | తె. | 4—40 గం. ని. |
| 22 శుక్ర | నవమి | రా. | 2—15 గం. ని. |

— నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి


మీ ఉత్తరాలు పెందరాళే బట్వాడా చేస్తాము

సూర్యనారాయణగారు,
ధీ నగర్,
విజయవాడ (2)

చిరునామాతో
జోన్ నెంబరు
వ్రాయండి

పెదపెద్ద నగరాలు అనేక శాఖలు బట్వాడా కోసుటుగా విభజింపబడ్డాయి.

జోన్ నెంబర్లనుబట్టి సార్టింగు వికేంద్రీకరించబడినది, మీ ఉత్తరాల బట్వాడా త్వరగా జరుగుతుంది.

జోన్ నెంబరు పైన వ్రాసి వున్న తపాలు విన్నగా ఆ బట్వాడా జోనుకే పంపబడుతాయి.

జోన్ నెంబరు వ్రాసివేని తపాలుకు సార్టింగు నిమిత్తం వ్యవధి పట్టుతుంది కనుక బట్వాడా ఆలస్యం కావచ్చును. మీ పూర్వ తపాలు బట్వాడాకు కోసులు ఏర్పడివుంటే, మీకు జాబులు వ్రాసేవారికి మీ చిరునామాతోబాటు ఆ జోన్ నెంబరుకూడా వ్రాయమని తెల్లియజేయండి.



మీ సౌకర్యంకోసం మాతో సహకరించండి
తంతి, తపాలా శాఖ

DA 59/34

